జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
మంగళవారం సెప్టెంబర్ 29, 2026 పేజీలు:12

## కలెక్టర్ వద్దకు కాలేజీ పంచాయితీ

చైతన్య కో-ఆపరేటివ్ జూనియర్ కాలేజీ అక్రమ మ్యూటే షన్ పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన డైరెక్టర్లు, గ్రామస్థులు.




12లో



# 120 ఏళ్ల తర్వాత భూముల రీసర్వే..

# నవంబర్ 15లోగా పూర్తి చేయాలి!

- భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం..

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : మంత్రి పొంగులేటి

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సమీక్షలో అధికారులకు కీలక ఆదేశాలు..

ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో నియోజకవర్గానికి 2 వేల ఇళ్లు

**మహబూబ్ నగర్/వనపర్తి, సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** దశాబ్దాలుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే భూముల రీసర్వే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. దాదాపు 120 ఏళ్ల క్రితం భూముల సర్వే జరిగిందని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర రీసర్వే ప్రక్రియను చేపట్టిందని తెలిపారు. ఈ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, నవంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించినా, అవినీతికి పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సోమవారం వనపర్తి ఐడీఓసీ సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని రెవెన్యూ, భూ రీసర్వే, ఇందిరమ్మ ఇళ్ల పథకం తదితర అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి పాల్గొన్నారు.

మిగతా 12 లో





# ఆయుర్వేద కేంద్ర ను ప్రారంభించిన ఎమ్మెల్యే







**గద్వాల ప్రజా జ్యోతి సెప్టెంబర్ 28:**

గద్వాల కొత్త బస్టాండ్ సమీపంలో ఐఎంసి మెగా ఆయుర్వేద కేంద్రంను సోమవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.ఆయుర్వేదం షాప్ లోని ఆయుర్వేదం సంబంధించిన సబ్బు పేస్టులను మొదట ఎమ్మెల్యే కొనుగోలు చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ,మన ఆరోగ్యం - మన చేతునేల్లోనే ప్రస్తుతం సమాజంలో వివిధ రసాయనాలతో కలిగిన సబ్బులను పేస్టులను, వాడడం వల్ల మనకు ఆరోగ్యపరమైన సమస్యలు రావడం జరుగుతుంది కాబట్టి ఆయుర్వేదం ద్వారా తయారుచేసిన సబ్బు పేస్టులను వాడడం వల్ల మంచి ఆరోగ్యాన్ని లభిస్తుంది అని తెలిపారు.దీర్ఘకాలిక వ్యాధులతో అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారికి శాశ్వత పరిష్కారానికి 100% ఆయుర్వేదిక ఔషధాలతో తయారుచేసిన వాటిని వాడితే ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మెన్ జంబు రామన్ గౌడ్,మున్సిపల్ వైస్ ఛైర్మెన్ శంకర్,మాజీ వ్యవసాయం మార్కెట్ ఛైర్మెన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షులు రాజశేఖర్,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కౌన్సిలర్స్ బాబర్ చంద్రశేఖర్,మాజీ కౌన్సిలర్స్ తుమ్మల నరసింహలు యాదవ్, మురళి,శ్రీను ముదిరాజ్,పూడర్ కృష్ణ,నాయకులు గోవిందు,మైలగడ్డ చంద్రశేఖర్,ధర్మ నాయడు,గాంధీ, కిరణ్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి నిర్లక్ష్యంగా ఆలస్యంగా వస్తున్న వివిధ శాఖల అధికారులు

## ప్రజావాణిలో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్న దృశ్యం

**ఆలంపూర్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రంలో ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించే మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి కొన్ని శాఖల అధికారులు సమయపాలన పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి నిర్వహించాల్సి ఉండగా, కొందరు అధికారులు ప్రారంభ సమయానికి హాజరుకాకుండా ఆలస్యంగా వస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. దీంతో తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు నిర్ణీత సమయానికి హాజరై ప్రజల సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



# క్రీడల్లో బ్రైట్ స్టార్ స్కూల్ విద్యార్థుల ఘన విజయం జిల్లా స్థాయికి ఎంపిక

**ఆలంపూర్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిన్న తాండపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 14 ఇయర్స్ బాయ్స్ విభాగం లో ఖో ఖో లో మొదటి బహుమతి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడికొండ లో అండర్ 17 ఇయర్స్ బాయ్స్ విభాగం ఖో ఖో లో మొదటి బహుమతి సాధించి మండల స్థాయి క్రీడా పోటీలలో బ్రైట్ స్టార్ స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు.మండల స్థాయిలో అత్యుత్తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించిన ఈ విద్యార్థులు తదుపరి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభలో పాఠశాల కరస్పాండెంట్ జె.పి. ఎస్తేర్ మేడం , అకాడమిక్ డైరెక్టర్ పి. దివ్య జ్యోతి విజేతలైన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులను పీఈటి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జె.పి. ఎస్తేర్ మేడం మాట్లాడుతూ “చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల మానసిక, శారీరక వికాసానికి ఎంతగానో తోడ్పడతాయి. మా పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం చాలా గర్వకారణంగా ఉంది. జిల్లా స్థాయిలో కూడా ఇదే రకమైన ప్రతిభను చాటి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలి“ అని ఆకాంక్షించారు.పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ పి. దివ్య జ్యోతి మాట్లాడుతూ “క్రీడల్లో గెలుపోటముల కంటే భాగస్వామ్యం, క్రమశిక్షణ చాలా ముఖ్యం. జిల్లా స్థాయికి సెలెక్ట్ అయిన విద్యార్థులందరికీ మా శుభాకాంక్షలు“ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పీఈటి , విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత దుస్తులు, బూట్లు, బెల్టుల పంపిణీ

**కృష్ణా సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

మండల ప్రాథమిక పాఠశాల ముడుమాలలో ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత దుస్తులు, బూట్లు, బెల్టుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కే. బాలరాజు, ఉపసర్పంచ్ జీ.రంగమ్మ, వార్డు సభ్యులు చెన్నయ్యగౌడ్, అంజనేయులు,పాఠశాల చైర్మన్ సాధు జయమహన్మన్న,బట్టల ఏజెన్సీ సభ్యులు,మధ్యాహ్న భోజన (యండీయం) ఏజెన్సీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత దుస్తులు, ఉచిత బూట్లు, ఉచిత బెల్టులను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థుల సౌకర్యం, ఆత్మవిశ్వాసం మరియు పాఠశాల పట్ల ఆసక్తిని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను అందిస్తూ వారి విద్యాభివృద్ధికి సహకరిస్తున్న పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి,రవికుమార్,విద్యార్థుల తల్లిదండ్రులు టీ.నరసింహా,రఫీ,శివమ్మ,పద్మమ్మ,నరసమ్మ,సురేఖ,హాఫీజా తదితరులు పాల్గొన్నారు.






# పేదల సొంతింటి కల సాకారం..

## ముగ్గు వేయించిన కౌన్సిలర్ సంతోషమ్మ మైనర్ బాబు

**ఆలంపూర్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

అయిజ మున్సిపాలిటీ 3వ వార్డు ఎస్సీ కాలనీలో నివసించే లిరాజిత (ఖ/శీ రాజు)ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి సోమవారం ముగ్గు వేసి శ్రీకారం చుట్టారు. స్థానిక కౌన్సిలర్ సంతోషమ్మ మైనర్ బాబు స్వయంగా దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి, లబ్ధిదారులకు అండగా నిలిచారు. నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడంలో ఎల్లప్పుడూ ముందుండే మన కౌన్సిలర్ కి కాలనీ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు. వారితో పాటు మున్సిపాలిటీ అధికారులు వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు





# ఇందిరమ్మ ఇళ్ల ప్రజవాణి లో ఎంపీడీఓ కు వినతిపత్రం

**కృష్ణా సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి )**

కృష్ణా మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజవాణి కార్యక్రమంలో ఖాన్ దొడ్డి,కున్సీ, చేగుంట, గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సమస్యలను అధికారులు దృష్టి కి తీసుకెళ్ళారు గతంలో నే ఎంపీడీఓ,ఆర్ఐ, ఏఓ, అధికారులకు ఇళ్ల వేరిఫికేషన్ కు సంబంధించిన జాబితాను అందజేసినట్లు తెలిపారు. సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి

**మల్దకల్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ ప్రిన్సిపాల్ శ్రీలతారెడ్డి పిలుపునిచ్చారు.ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో 'నషాముక్త యువవికసిత్ భారత్' కార్యక్రమంలో భాగంగా సోమవారం మల్దకల్ పట్టణంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులు పట్టణ పురవీధుల్లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం బస్టాండ్ ఆవరణలో అధ్యాపకుల ఆధ్వర్యంలో విద్యార్థులతో డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీలతారెడ్డి మాట్లాడుతూ,వికసిత్ భారత్2047 లక్ష్యంలో భాగంగా మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి యువతను భాగస్వాములను చేసేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మాదకద్రవ్యాల వినియోగం యువత ఆరోగ్యం,జీవనశైలిపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు కుటుంబాలపై ఆర్థిక,సామాజిక సమస్యలకు దారితీస్తుందని పేర్కొన్నారు.విద్యార్థులు, ప్రజలు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంచుకుని వాటికి దూరంగా ఉండాలని సూచించారు.మాదకద్రవ్యాల వినియోగం,విక్రయం చట్టవిరుద్ధమని, ఎక్కడైనా డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రామాంజనేయులు గౌడ్,నరసింహులు,అధ్యాపకులు భాగ్యలక్ష్మి,రాఘవేంద్ర,మాధురి, శ్రీకాంత్,సుధాకర్,కమలహాసన్,ఇఫ్తికర్,హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది,పోలీసు సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.









# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో అక్రమాలు అవకతవకలపై ఆందోళన కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై ఆగ్రహం

**- కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి - డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి**

**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 28:**



ప్రజాస్వామ్య పరిరక్షణ,ఓటు హక్కు సంరక్షణ కోసం ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఆదేశానుసారం జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.డీసీసీ అధ్యక్షుడు మలిచేటి రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో జరుగుతున్నాయని ఆరోపిస్తున్న అక్రమాలు,అవకతవకలు మరియు కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష ధోరణికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రంలోని పాత బస్టాండునుండి వైఎస్ఆర్ సర్కిల్‌లో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వం,బీజేపీ మరియు ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి ప్రతీకగా రూపొందించిన 'రావణాసురుడి' పోలుస్తూ మోదీ తో దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.ప్రజల ఓటు హక్కును ఏ విధంగానూ బలహీనపరిచే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజల ఓటుతో వస్తుంది ఆ ఓటు హక్కు స్వేచ్ఛగా,నిష్పక్షపాతంగా వినియోగించుకునే వాతావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉంది అని ఎన్నికలు కేవలం ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రక్రియ కాదు ప్రజాస్వామ్యంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి ప్రతీక అని ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత,నిష్పక్షపాత వైఖరి తప్పనిసరిగా ఉండాలని డిమాండ్ చేశారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు కు వినతిపత్రం అందజేశారు.ఎస్.ఐ. ఆర్ ప్రక్రియపై సమగ్రంగా పరిశీలించి,ప్రజల అనుమానాలను నివృత్తి చేసే విధంగా పారదర్శక చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్,గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,మాజీ గ్రంథాలయ చైర్మన్ రామన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్లు రామేశ్వరమ్మ కుర్మన్న,గౌస్, మద్దిలేట్టి,జనరల్ సెక్రటరీ శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,మధు నాయుడు,ధరూర్ రవి,నర్సిరెడ్డి, డాక్టర్ నర్సింగరావు,ఎల్లారెడ్డి, శ్యామ్,తిమ్మప్ప,తిమ్మరెడ్డి,నరేందర్, యోగిరెడ్డి,నగేష్,మహేందర్,మహబూబ్, సతీష్,గద్వాల పట్టణ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,మండల, పట్టణ నాయకులు,ప్రజాప్రతినిధులు,యువజన కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్,సోషల్ మీడియా విభాగం నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# బాధితులకు భరోసా కల్పించాలి.!

# మహిళా ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు..

## - మహిళా పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలో ఎస్పీ జానకి కీలక ఆదేశాలు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 28 ( సాక్ష్యం బ్యూరో ):**

మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, బాధితులకు న్యాయం జరిగేలా నిబద్ధతతో పనిచేయాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. మహిళా పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారురాలు పోలీసులపై నమ్మకంతో తిరిగి వెళ్లేలా సిబ్బంది సేవలు అందించాలని సూచించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం మహబూబ్‌నగర్ మహిళా పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ డి.జానకి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి విధులు, బాధ్యతలు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులు, పనితీరుపై సమీక్ష నిర్వహించారు.ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దుపోలీస్ స్టేషన్ రిసెప్షన్‌లో ఫిర్యాదుల స్వీకరణ, నమోదు, ఆన్‌లైన్‌లో పిటిషన్ల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఫిర్యాదుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. స్టేషన్ డైరీ, ఎఫ్ఐఆర్‌లు, దర్యాప్తు రికార్డులు, పిటిషన్ రిజిస్టర్లు, కోర్టు కేసులు, అరెస్ట్, బెయిల్ రికార్డులతో పాటు మహిళలు, బాలికలకు సంబంధించిన కేసుల వివరాలను తనిఖీ చేశారు. మహిళలు, బాలికలు తమ సమస్యలను చెప్పుకునేందుకు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారితో సున్నితంగా, గౌరవప్రదంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. బాధితుల ఫిర్యాదులను ఓర్పుతో విని, ఎలాంటి జాప్యం లేకుండా నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

### బాధితుల గోప్యతకు ప్రాధాన్యం

మహిళలకు సంబంధించిన కేసుల్లో బాధితుల వ్యక్తిగత వివరాలు బయటకు వెళ్లకుండా గోప్యతను కాపాడాలని ఆదేశించారు. అవసరమైనప్పుడు కౌన్సెలింగ్, ఇతర సహాయక సేవలు అందించడంతో పాటు కేసు దర్యాప్తు పురోగతిపై బాధితులకు తగిన సమాచారం అందించాలని సూచించారు.మహిళలు, బాలికలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, అవసరమైన సాక్ష్యాలను పకడ్బందీగా సేకరించాలని తెలిపారు. నిందితులకు చట్టప్రకారం శిక్ష పడేలా కేసులను బలోపేతం చేయాలని ఆదేశించారు.

### పెండింగ్ కేసులపై నిరంతర సమీక్ష

పెండింగ్ కేసులు, కోర్టు కేసుల పురోగతి, వారెంట్లు, సమన్లు, మహిళల ఫిర్యాదుల పరిష్కారంపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహిస్తూ, దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ.. విధి నిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యతాయుత వైఖరి, ప్రజల పట్ల మర్యాదపూర్వక ప్రవర్తన ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. మహిళల భద్రతకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పాటు బాధితులకు న్యాయం అందేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్లు కృష్ణంరాజు, శైలజతో పాటు







పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అయిజ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకత్వంలో ఎంబి.బిఎస్ సీట్స్ సాధించిన వారికి శాలువా పూలమాలలతో ఘన సన్మానం

**ఆలంపూర్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సోమవారం సాయంకాలం అయిజ మండల పరిధిలోని ఎంబి .బిఎస్ సాధించిన వారికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకత్వంలో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పోతుల మధుసూదన్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ , ఎండి తాహెర్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర నాయకులు, బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షులు అశ్వ మారెప్ప హాజరయ్యారు. (సన్మాన గ్రహీతలు) గీతిక అయిజ, కళ్యాణ్ రాజ్ అయిజ, అశోక్ ఈడు గొంపల్లి, కంసలి హాసిని అయిజ, నఫీస్ అయిజ, శాంతి కుమారి ఏక్లాస్ పురం, రాహిల్ అయిజ ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మీరు మీ భవిష్యత్తులో వైద్యరంగంలో మంచి సేవలు చేస్తారని ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు ఉచిత సేవలు అందిస్తారని ఈ సందర్భంగా ప్రవక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అయిజ ఆంజనేయులు మాదిగ, ఎస్పీ హనుమంతు మాదిగ, ఉప్పల దేవన్న మాదిగ, క్రిస్టఫర్ ఆర్ అండ్ బి ఉద్యోగి, ఎం ఎస్ ఎఫ్ విద్యార్థి జిల్లా ఇన్చార్జి నాయకులు దేవరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.





# ఓటు హక్కు పరిరక్షణ కోసం ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ నిరసన

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 28:**

ఛత్తీస్‌గఢ్ లో ప్రజాస్వామ్య పరిరక్షణ,ఓటు హక్కు సంరక్షణ కోసం ఏఐసీసీ ఆదేశాల మేరకు ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు.నల్ల చొక్కా ధరించి నిరసనలో ఏఐసీసీ కార్యదర్శి,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ఇన్‌చార్జి డా.ఎస్.ఏ. సంపత్ కుమార్ పాల్గొన్నారు.ఎస్.ఐ. ఆర్ ప్రక్రియలో అక్రమాలు,అవకతవకలుజరుగుతున్నాయంటూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి ఉండాలని సంపత్ కుమార్ డిమాండ్ చేశారు.





# బాధితులు మనోధైర్యం కోల్పోవద్దు - ఎమ్మెల్యే వంశీకృష్ణ

- చరవాణి ద్వారా నిందితునికి పట్టుకోవాలని సిఐని కోరిన ఎమ్మెల్యే

- బాధితులకు ధైర్యం నింపుతున్న మాజీ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ రెండోవాడు సాయి నగర్ కాలనీలో సలీం అనే యువకుడు 10 రూపాయల మిత్తి ఆశ చూపి మహిళల వద్ద కోట్ల రూపాయలు కొల్లగొట్టి పరారైన విషయం విధితమే. సోమవారం మాజీ కౌన్సిలర్ సుంకరి నిర్మలా బాలరాజ్ మోసపోయిన బాధితుల పక్షాన ఉంటూ, వారికి మనోధైర్యం నింపుతూ అచ్చంపేట పట్టణంలోని క్యాంప్ కార్యాలయానికి బాధితులకు తీసుకొని వెళ్లి, ఎమ్మెల్యే వంశీకృష్ణ వద్ద ఘరానా మోసానికి సంబంధించి, పెద్ద ఎత్తున మహిళలు మోసపోయారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్ళగా ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పందిస్తూ, స్థానిక సీఐ కి చరవాణి ద్వారా మాట్లాడుతూ సాయి నగర్ కాలనీ కి చెందిన మహిళలు 10 రూపాయల మిత్తికి ఆశపడి, కూలి నాలి చేసుకున్న డబ్బులు మరి బంగారం తాకట్టు పెట్టి, సలీం యువకుని వద్ద కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు..బాధితులకు మేలు జరిగే విధంగా మోసం చేసిన యువకునికి అదుపులో తీసుకొని చట్టపరమైన చర్యలు చేపట్టి, బాధితులకు న్యాయం చేయాలని సిఐతో ఎమ్మెల్యే తెలుపగా.. క్లూస్ టీమ్లు నిందితుని కొరకు గాలిస్తున్నారని ఎమ్మెల్యేకి సిఐ వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు మోసపోయిన మహిళలతో మాట్లాడుతూ.. మీకు అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా మీరు మనోధైర్యాన్ని కోల్పోవద్దని, మీ డబ్బులు ఇప్పించే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తామని బాధితులకు సూచించారు. పట్టణంలో ఇలాంటి మోసాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టుతామని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. బాధితుల వెంట కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ బాధిత మహిళలు తదితరులు ఉన్నారు





# డంపింగ్ యార్డులో గాంధీ విగ్రహం.. అలంపూర్ మున్సిపాలిటీ తీరుపై విమర్శలు

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 28:**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ కేంద్రంలోని అలంపూర్ మున్సిపాలిటీలో మహాత్మా గాంధీ విగ్రహానికి అవమానం జరిగిందంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డులో గాంధీ విగ్రహం పడివుండటం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఈ విధంగా నిర్లక్ష్యంగా పడేయడం బాధాకరమని స్థానికులు పేర్కొన్నారు. విగ్రహం అక్కడికి ఎలా చేరింది? ఎవరి ఆదేశాల మేరకు తరలించారు? విగ్రహాన్ని ధ్వంసం చేశారా లేదా తరలించే క్రమంలో దెబ్బతిందా? అనే విషయాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని వారు కోరుతున్నారు.ఈ ఘటనకు బాధ్యులైన సిబ్బంది, అధికారులపై విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.







# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు!

## - 130 వినతులు స్వీకరించిన జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సత్వరం పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్వో ఎ. నిర్మల ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను సావధానంగా విని, ప్రతి సమస్యను పరిశీలించి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను అధికారులు కేవలం స్వీకరించి పక్కన పెట్టకుండా, వాటి వివరాలను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని డీఆర్వో సూచించారు. అవసరమైన చోట క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు.

### 130 ఫిర్యాదుల స్వీకరణ:

ప్రజావాణిలో మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాలు, భూ సర్వేరికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, గిరిజన అభివృద్ధి, విద్యుత్, విద్య, వైద్యఆరోగ్యం, మైనింగ్, అటవీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 130 వినతులను అధికారులు స్వీకరించారు.

### పోషణ కార్యక్రమాలు విజయవంతం చేయాలి:

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో డీఆర్వో ఎ. నిర్మల మాట్లాడుతూ, మహిళాశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న పోషణ్ మా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు."మన అంగన్‌వాడీమన బాధ్యత" అనే థీమ్‌తో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా పిల్లలు, గర్భిణులకు పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించాలని తెలిపారు.గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో నిర్వహించే పోషణ కార్యక్రమాలకు మహిళాశిశు సంక్షేమ శాఖకు విద్య, వైద్యఆరోగ్య, పంచాయతీరాజ్‌తో పాటు అన్ని సంబంధిత శాఖల అధికారులు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు.

### వయోవృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

ఈ నెల 24వ తేదీ నుంచి నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా సీనియర్



సిటిజన్ల కోసం పాటల పోటీలు, యోగా తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డీఆర్వో తెలిపారు. విద్యాశాఖ సహకారంతో పాఠశాలల్లో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహించి, తాతలు, అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యల పట్ల గౌరవం, కుటుంబ విలువలు, మానవతా విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. మండలస్థాయి అధికారులు, సిబ్బంది ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాలు విజయవంతంగా జరిగేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని డీఆర్వో ఎ. నిర్మల ఆదేశించారు.ఈ సమావేశంలో భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ ఇన్‌చార్జి డీపీఓ వెంకట్‌రెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, జిల్లా మహిళాశిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోషక లోపం ఉన్న చిన్నారులకు వెంటనే వైద్య పరీక్షలు చేయించాలి.

## ఐసిడిఎస్ సూపర్వైజర్ రమ్య

**వీపనగండ్ల, ప్రజా జ్యోతి రిపోర్టర్.**



పోషక లోపంతో తక్కువ బరువుతో ఉన్న చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ రమ్య సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం తక్కువ బరువు ఉన్న చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్నారుల బరువు, ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ రమ్య మాట్లాడుతూ చిన్నారుల్లో పోషక లోపాన్ని గుర్తించిన వెంటనే వైద్య పరీక్షలు చేయించి, వైద్యుల సూచనల మేరకు తగిన పోషకాహారం అందించాలని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. బాలింతలు కూడా తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ప్రతిరోజూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.పిల్లలకు కేవలం అన్నం మాత్రమే కాకుండా పాలు, గుడ్లు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు, కూరగాయలు, పండ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను వయస్సుకు అనుగుణంగా అందించాలని తెలిపారు. ఆరు నెలల తర్వాత పిల్లలకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారాన్ని క్రమంగా పరిచయం చేయాలని సూచించారు. ఇంట్లో లభించే పోషక విలువలు కలిగిన ఆహారంతోనే పిల్లల ఎదుగుదలను మెరుగుపరచవచ్చని తెలిపారు.తక్కువ బరువుతో ఉన్న చిన్నారులను అంగన్‌వాడీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని, వారి బరువును క్రమం తప్పకుండా నమోదు చేసి ఆరోగ్య పరిస్థితిలో మార్పులను గమనించాలని సూచించారు. పిల్లల్లో నీరసం, బరువు పెరగకపోవడం, ఆకలి లేకపోవడం లేదా ఎదుగుదలలో సమస్యలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి వైద్యుల సలహా పొందాలని తెలిపారు.తల్లిదండ్రులు, బాలింతలకు పోషకాహారం, పరిశుభ్రత, పిల్లల సంరక్షణపై అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించార

ప్రజాజ్యోతి
మంగళవారం సెప్టెంబర్ 29, 2026

# ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పోరుబాట.. కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా

## చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, ఓటు హక్కుకు సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై, ముఖ్యంగా ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలకు నిరసనగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఇచ్చిన పిలుపు మేరకు ఈ ఆందోళన చేపట్టారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.




### ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమం: సంజీవ్ ముదిరాజ్

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలకమని, ప్రజల ఓటు హక్కుపై ప్రతి ఒక్కరికీ పూర్తి విశ్వాసం ఉండాలని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి పలు అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతపై ఎన్నికల సంఘం స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐసీసీ పిలుపు మేరకు సెప్టెంబర్ 28న దేశవ్యాప్తంగా జిల్లా స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఓటర్ల జాబితాలో జరిగే మార్పులు, చేర్పులపై సమగ్రంగా, స్వతంత్రంగా పరిశీలన జరగాలని, ఓటు హక్కు విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని సంజీవ్ ముదిరాజ్ స్పష్టం చేశారు.



### కాంగ్రెస్ పార్టీ ప్రధాన డిమాండ్లు:

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి. ఎస్ఐఆర్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలి. ప్రజాస్వామ్యాన్ని, ప్రజల ఓటు హక్కును పరిరక్షించాలి. ఈ ధర్నాలో డీసీసీ కమిటీ సభ్యులు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బైక్ పై నుంచి జారిపడి యువకుని దుర్మరణం

## - మృతుని భార్య స్వర్ణలత ఫిర్యాదు తో కేసు నమోదు

## - అచ్చంపేట ఎస్సై నరేష్



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో)**

నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలానికి చెందిన కేకావత్ పవన్ తండ్రి జైపాల్ వయస్సు(27) సోమవారం రాత్రి అందాజా 12:30 గంటల సమయంలో బైక్ పైనుంచి కింద పడి తలకు రక్తస్రావమై, అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల అచ్చంపేట ఎస్సై నరేష్ వివరాల మీదకు ఇలా ఉన్నాయి తన సొంత గ్రామం బాణాల నుండి నడింపల్లి వెళ్లే క్రమంలో, బైక్ స్కిన్ డై అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని అచ్చంపేట ఎస్సై నరేష్ వివరణలో పేర్కొన్నారు. భార్య స్వర్ణలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు నిర్వహించి, కేసు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ ప్రమాదాన్ని సంబంధించి పూర్తి వివరాలను తర్వాత వెల్లడిస్తామని తెలిపారు



# రెసిడెన్షియల్ పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

## - విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం, భద్రత కల్పించాలి : సీఎస్ సంజయ్ జాజు




**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన ఆహారం, సురక్షిత వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరుపై సీఎస్ సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, సంబంధిత అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

### పారిశుద్ధ్యం, ఆహారం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి:

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, ఆహార నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, మౌలిక వసతులను అధికారులు తరచుగా తనిఖీ చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరుతో పాటు సిబ్బంది హాజరును కూడా క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా వంటశాలలు, ఆహార పదార్థాల నిల్వ, పరిశుభ్రత వంటి అంశాలను తరచుగా తనిఖీ చేయాలని ఆదేశించారు.

### విద్యార్థుల భద్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ:

విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, మానసిక స్థితిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సంజయ్ జాజు సూచించారు. అవసరమైన చోట కౌన్సెలింగ్ సదుపాయాలను బలోపేతం చేయాలని తెలిపారు. విద్యార్థులకు సంబంధించిన సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు నిరంతర పర్యవేక్షణ అవసరమని అన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు, భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.

### తనిఖీలకు సమగ్ర యాప్:

రెసిడెన్షియల్ పాఠశాలల్లో నిర్వహిస్తున్న తనిఖీలను ఒకే సమగ్ర యాప్ ద్వారా పర్యవేక్షించేలా వ్యవస్థను రూపొందించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి సంస్థలో నిర్వహించిన తనిఖీల వివరాలు, గుర్తించిన లోపాలు, వాటిపై తీసుకున్న చర్యలు, సమస్యల పరిష్కార పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధంగా వ్యవస్థ ఉండాలని సూచించారు. సాంకేతిక పర్యవేక్షణతో పాటు క్షేత్రస్థాయి మానవ పర్యవేక్షణ కూడా సమాంతరంగా కొనసాగాలని ఆయన స్పష్టం చేశారు.

### మంచి విధానాలను పరస్పరం పంచుకోవాలి

రెసిడెన్షియల్ పాఠశాలల్లో అమలు చేస్తున్న మంచి విధానాలు, ఉత్తమ పద్ధతులను జిల్లాల మధ్య పరస్పరం పంచుకోవాలని సీఎస్ సూచించారు. తద్వారా అన్ని రెసిడెన్షియల్ సంస్థల్లో మెరుగైన ప్రమాణాలను అమలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. సమస్యలను గుర్తించడం మాత్రమే కాకుండా వాటికి శాశ్వత పరిష్కారాలు చూపేలా అధికారులు పనిచేయాలని సూచించారు. క్యాంపస్ పరిసరాల్లో డ్రైనేజీ, పెస్ట్ కంట్రోల్, తాగునీరు, ఇతర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అవసరమైన చోట సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, జిల్లా ఎస్సీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి సునీత, జిల్లా ఎస్టీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి ఛత్రు నాయక్, ఆర్‌సీవోలు, రెసిడెన్షియల్ పాఠశాలల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ఒక దరఖాస్తు

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి ఒక దరఖాస్తు వచ్చినట్లు ఎంపీడీవో నరసింహులు తెలిపారు.ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తును సంబంధిత శాఖ అధికారులకు అందించి, సమస్యను పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.




# పదోన్నతి బాధ్యతలను మరింత పెంచుతుంది

## - జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న కే. శ్రీనివాసులు, వంగూరు పోలీస్ స్టేషన్ ఏ.ఎస్.ఐ ఇబ్రహీం,కొల్లాపూర్ ఏ.ఎస్ఐ రామస్వామి గౌడ్ లు ఇటీవలే ఎస్సై లు గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అభినందనలు తెలిపుతూ ముగ్గురికి సబ్ ఇన్స్పెక్టర్ హోదాకు సంబంధించిన స్టార్స్ అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతిఅనేది కేవలం ఉద్యోగంలో ఉన్నత స్థానానికి ఎదగడమే కాకుండా బాధ్యతలు మరింత పెంచుతుందని పదోన్నతిపొందిన పోలీస్ సిబ్బంది తమబాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని,పోలీస్ శాఖలో క్రమశిక్షణ,నిజాయితీ,సేవాభావం వంటి విలువలనుపాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,ఆర్.ఐ రాఘవరావు. సిబ్బంది పాల్గొన్నారు.



# రెసిడెన్షియల్ పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

## – విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం, భద్రత కల్పించాలి

## : సీఎస్ సంజయ్ జాజు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన ఆహారం, సురక్షిత వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సోమ వారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరుపై సీఎస్ సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, సంబంధిత అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

**పారిశుధ్యం, ఆహారం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి:**

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో పారిశుధ్యం, తాగునీరు, ఆహార నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, మౌలిక వసతులను అధికారులు తరచుగా తనిఖీ చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరుతో పాటు సిబ్బంది హాజరును కూడా క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా వంటశాలలు, ఆహార పదార్థాల నిల్వ, పరిశుభ్రత వంటి అంశాలను తరచుగా తనిఖీ చేయాలని ఆదేశించారు.

**విద్యార్థుల భద్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ :**

విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, మానసిక స్థితిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సంజయ్ జాజు సూచించారు. అవసరమైన చోట కౌన్సెలింగ్ సదుపాయాలను బలోపేతం చేయాలని తెలిపారు.విద్యార్థులకు సంబంధించిన సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు నిరంతర పర్యవేక్షణ అవసరమని అన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు, భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.

**తనిఖీలకు సమగ్ర యాప్:**

రెసిడెన్షియల్ పాఠశాలల్లో నిర్వహిస్తున్న తనిఖీలను ఒకే సమగ్ర యాప్ ద్వారా పర్యవేక్షించేలా వ్యవస్థను



రూపొందించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి సంస్థలో నిర్వహించిన తనిఖీల వివరాలు, గుర్తించిన లోపాలు, వాటిపై తీసుకున్న చర్యలు, సమస్యల పరిష్కార పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధంగా వ్యవస్థ ఉండాలని సూచించారు. సాంకేతిక పర్యవేక్షణతో పాటు క్షేత్రస్థాయి మానవ పర్యవేక్షణ కూడా సమాంతరంగా కొనసాగాలని ఆయన స్పష్టం చేశారు.

**మంచి విధానాలను పరస్పరం పంచుకోవాలి**

రెసిడెన్షియల్ పాఠశాలల్లో అమలు చేస్తున్న మంచి విధానాలు, ఉత్తమ పద్ధతులను జిల్లాల మధ్య పరస్పరం పంచుకోవాలని సీఎస్ సూచించారు. తద్వారా అన్ని రెసిడెన్షియల్ సంస్థల్లో మెరుగైన ప్రమాణాలను అమలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. సమస్యలను గుర్తించడం మాత్రమే కాకుండా వాటికి శాశ్వత పరిష్కారాలు చూపేలా అధికారులు పనిచేయాలని సూచించారు. క్యాంపస్ పరిసరాల్లో డ్రైనేజీ, పెస్ట్ కంట్రోల్, తాగునీరు, ఇతర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అవసరమైన చోట సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, జిల్లా ఎస్సీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి సునీత, జిల్లా ఎస్టీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి ఛత్రు నాయక్, ఆర్‌సీవోలు, రెసిడెన్షియల్ పాఠశాలల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిందనూరు గ్రామ అభివృద్ధికి రూ.20 లక్షలు మంజూరు చేయాలని

## ఎంపీడీవో జి.కృష్ణయ్య కు వినతిపత్రం అందజేసిన సిందనూరు గ్రామ సర్పంచ్ ఇంద్రసేన గౌడ్ & బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవి రెడ్డి

**ఆలంపూర్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల కేంద్రంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో జి. కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ప్రజావాణిలో సిందనూరు గ్రామ సర్పంచ్ ఇంద్రసేన గౌడ్ & బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవి రెడ్డి పాల్గొని గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేయడం జరిగింది,అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ, బీసీ, కురుమ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. మొత్తం రూ.20 లక్షల అంచనా వ్యయంతో పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉందని తెలిపారు. అదేవిధంగాగ్రామంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు ఈ నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ ఇంద్రసేన గౌడ్ కోరారు. అభివృద్ధి పనులకు తక్షణమే నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎంపీడీవో తో విజ్ఞప్తి చేశారు.



# విద్యకు పేదరికం... అడ్డు కాదు

- చదువుల తల్లి ఝాన్సీకి అండగా సాదే రాజు
- నాడు కూలీ.. మేకల కాపరి.. నేడు వైద్య విద్యార్థిని
- మొదటి ఏడాది చదువుకు రూ.లక్ష అందజేత
- ఐదేళ్ల మెడిసిన్ పూర్తయ్యే వరకు అండగా ఉంటానని హామీ
- విద్యాపరంగా దత్తత తీసుకున్న సాదే రాజు



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో)**

నల్లమల్ల ప్రాంతానికి చెందిన, ఝాన్సీ విద్యకు పేదరికం అడ్డు కాదని మెడిసిన్ సీట్ సాధించి, ఎందరికో ఆదర్శంగా నిలిచింది."కూడు కోసం కూలి.. కల కోసం చదువు" అంటూ పేదరికాన్ని జయించి మెడిసిన్‌లో సీటు సాధించిన అచ్చంపేటకు చెందిన చదువుల తల్లి ఝాన్సీకి మానవతా హస్తం సోమవారం అందింది. వైద్య విద్యార్థిని ఝాన్సీ విజయగాథకు స్పందించిన అచ్చంపేటకు చెందిన విద్యావంతుడు, సమాజహితం కోరే సాదే రాజు.. ఆమె వైద్య విద్యకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు.ఝాన్సీ కుటుంబ పరిస్థితులను తెలుసుకునేందుకు పట్టణంలోని సాయినగర్ కాలనీలో స్వయంగా ఆమె ఇంటికి వెళ్లిన సాదే రాజు.. అక్కడి పరిస్థితులను చూసి చలించిపోయారు. చిన్న రేకుల షెడ్డులో కుటుంబం జీవించడం, సొంత ఇల్లు, భూమి లేకపోవడం, తల్లిదండ్రులు కూలి, మేకల కాపరి పనులపై ఆధారపడటం వంటి పరిస్థితులను స్వయంగా..తెలుసుకున్నారు. ఇన్ని ఇబ్బందుల మధ్య కూడా ఝాన్సీ చదువుపై చూపుతున్న పట్టుదలను చూసి ఆమెకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.

## మొదటి ఏడాది చదువుకు రూ.లక్ష సాయం:

నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఝాన్సీకి సీటు వచ్చిన విషయం తెలుసుకున్న సాదే రాజు.. మొదటి సంవత్సరం వైద్య విద్యకు అవసరమైన ఖర్చుల కోసం రూ.లక్ష నగదును అందజేశారు. ఈ సందర్భంగా లక్ష రూపాయలను అందుకున్న ఝాన్సీ తండ్రి మల్లయ్య కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపారు.కేవలం మొదటి ఏడాదితో తన సహాయం ముగియదని.. ఝాన్సీ ఐదేళ్ల వైద్య విద్య పూర్తయ్యే వరకు అవసరమైన ఖర్చులకు తనవంతు సహకారం అందిస్తానని సాదే రాజు హామీ ఇచ్చారు. చదువు కొనసాగించే క్రమంలో ఎలాంటి విద్యాపరమైన అవసరం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.

## విద్యాపరంగా దత్తత:

పేదరికం కారణంగా ప్రతిభావంతురాలైన విద్యార్థిని చదువు మధ్యలో ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఝాన్సీని విద్యాపరంగా దత్తత తీసుకుంటున్నట్లు సాదే రాజు ప్రకటించారు."ఝాన్సీకి మెడిసిన్‌లో సీటు రావడం గొప్ప విషయం. అయితే ఆ సీటును నిలబెట్టుకుని ఐదేళ్ల వైద్య విద్యను పూర్తిచేయడం ఆమె కుటుంబానికి ఆర్థికంగా చాలా కష్టమైన విషయం. ఆమె కుటుంబ పరిస్థితులను స్వయంగా చూసిన తర్వాత నా వంతుగా ఆమె చదువు పూర్తయ్యే వరకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నాను" అని సాదే రాజు తెలిపారు.

## నేను పడిన కష్టాలు ఇతరులకు రావద్దు

ఝాన్సీ కుటుంబ పరిస్థితులను చూసిన తర్వాత తన విద్యాభ్యాస సమయంలో ఎదుర్కొన్న కష్టాలను కూడా సాదే రాజు గుర్తు చేసుకున్నారు."నేను చదువుకునే రోజుల్లో కూడా ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాను. ఆ కష్టాలు ఎంత బాధాకరంగా ఉంటాయో నాకు తెలుసు. అలాంటి పరిస్థితులు మరొకరి జీవితంలో రాకూడదనే ఉద్దేశంతోనే ఝాన్సీ చదువుకు అండగా నిలవాలనినిర్ణయించుకున్నాను" అని ఆయన పేర్కొన్నారు.పేదరికం ప్రతిభకు అడ్డంకి కాకూడదని, ప్రతిభ ఉన్న విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే వరకు సమాజం చేయూతనివ్వాలని ఆయన అన్నారు. ఝాన్సీ తన పరిస్థితులను అధిగమించి వైద్య విద్యలో సీటు సాధించడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.కూలి నుంచి మెడికల్ కాలేజీ వరకుఝాన్సీ విజయం సాధారణమైనది కాదు. కుటుంబ పరిస్థితుల దృష్ట్యా..అవసరమైనప్పుడు వ్యవసాయ కూలీగా పనిచేసింది. తండ్రి అనారోగ్యంతో మేకలు కాయలేని సమయంలో మేకల వెంట వెళ్లింది. పగలంతా పనుల్లో నిమగ్నమై.. రాత్రి వేళ పుస్తకాలతో కుస్తీ పట్టింది.సెల్‌ఫోన్, ఆడంబరాలకు దూరంగా ఉంటూ.. సమయం దొరికినప్పుడల్లా చదువుకే ప్రాధాన్యం ఇచ్చింది. అచ్చంపేట ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి వెయ్యి మార్కులకు 975 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచింది. అనంతరం



నీట్‌లో ఉత్తీర్ణత సాధించి నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది.ఒక హస్తం .. ఒక కాబోయే యువ డాక్టర్ కి దారిఒక పేద విద్యార్థి ప్రతిభను గుర్తించి ఆమె చదువుకు అండగా నిలిస్తే.. అది ఒక్క కుటుంబానికే కాదు, భవిష్యత్తులో సమాజానికీ ఉపయోగపడుతుంది అని అంటాడు రాజు.

మేకల వెంట నడిచిన ఝాన్సీ అడుగులు.. ఇక మెడికల్ కాలేజీ వైపు సాగనుంది కూలి పనులు చేసిన చేతులు.. రేపు తెల్లకోటు ధరించబోతుంది. చిన్న రేకుల షెడ్డులో వెలిగిన చదువు దీపం.. భవిష్యత్తులో పేదల జీవితాల్లో ఆరోగ్య వెలుగులు నింపాలని సాదే రాజు ఝాన్సీని అభినందించారు.

# 120 ఏళ్ల తర్వాత భూముల రీసర్వే.. నవంబర్ 15లోగా పూర్తి చేయాలి!

మొదటిపేజీ తరువాయి

**భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం:**

ఉమ్మడి జిల్లాలోని మండలాల వారీగా భూ రీసర్వే పురోగతిని తహసీల్దార్లు, సర్వేయర్లను అడిగి మంత్రి సమీక్షించారు. రైతుల నుంచి వస్తున్న అభిప్రాయాలను తెలుసుకున్నారు.భూముల హద్దులు, యాజమాన్య హక్కులకు సంబంధించిన వివాదాలతో పాటు సాదా బైనామా వంటి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రీసర్వే దోహదపడుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీసర్వే చేపడుతున్నట్లు, నక్షాలో లేని 413 గ్రామాల్లోనూ సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ముందుగా గ్రామాల సరిహద్దులను పక్కాగా నిర్ధారించిన తర్వాతే భూముల సర్వే చేపట్టాలని ఆదేశించారు. తహసీల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే పనులను పర్యవేక్షించాలని సూచించారు. రీసర్వే కోసం ఆధునిక రోవర్లను అన్ని జిల్లాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. నిర్దేశిత ప్రణాళిక ప్రకారం నాణ్యతతో సర్వే పూర్తి చేయాలని, అటవీ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

**రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దు:**

రీసర్వే ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి స్పష్టం చేశారు. సర్వేకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు అందించాలని, వారి సందేహాలను క్షేత్రస్థాయిలోనే నివృత్తి చేయాలని సూచించారు. రైతులను అనవసర కారణాలతో కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సరికాదని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన సమస్యలను గుర్తించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీకి మించి ఎకరానికి రూ.60 చొప్పున చెల్లిస్తున్నామని, ప్రతి 15 రోజులకు ఒకసారి చెల్లింపులు చేస్తున్నామని తెలిపారు. సర్వేయర్లకు నెలవారీ వేతనం ఇస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వలేదని, అలాంటి విధానం సాధ్యం కాదని స్పష్టం చేశారు.

**ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో 2 వేల ఇళ్లు:**

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నిజమైన అర్హులైన లబ్ధిదారులకే ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి పొంగులేటి అధికారులకు సూచించారు. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు కేటాయించామని, రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 2,000 ఇళ్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. తొలి విడతలో జరిగిన తప్పులు రెండో విడతలో పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రీసర్వే ప్రక్రియ ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి.. భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అధికారులు బాధ్యతతో పనిచేయాలని స్పష్టం చేశారు.

**ప్రజల అర్జీలు వారం రోజుల్లో పరిష్కరించాలి: జూపల్లి**

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే అర్జీలను అధికారులు క్రమబద్ధంగా పరిశీలించి పరిష్కార మార్గాలు చూపాలని సూచించారు.ప్రతి నెలా ఒక్కో మండలానికి ఒక రోజును కేటాయించి ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహించాలని, సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజల అర్జీల స్వీకరణ కోసం ప్రత్యేక వాట్సాప్ నంబర్ ఏర్పాటు చేసి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలు వారం రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు.

**మక్తల్, ఆత్మకూరుకు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలి:**

మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో మక్తల్, ఆత్మకూరుకు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో ప్రతిపాదించిన పవర్ ప్లాంట్‌కు సంబంధించిన భూ సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, గృహ నిర్మాణ పథకాలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రులు ఆదేశించారు.

**వనపర్తి భూ సమస్యలకు రెండు వారాల్లో పరిష్కారం:**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రస్తావించిన సమస్యలపై స్పందించిన మంత్రి పొంగులేటి.. వనపర్తి పట్టణ శివారులోని సర్వే నంబర్ 9లో రెవెన్యూ, దేవాదాయ శాఖల మధ్య ఉన్న వివాదాన్ని పరిష్కరించాలని ఆదేశించారు. వనపర్తి బైపాస్ రహదారికి సంబంధించి అటవీ శాఖకు ప్రత్యామ్నాయ భూమి కేటాయించిన నేపథ్యంలో మిగిలిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ రెండు అంశాలపై రెండు వారాల్లోగా పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.

**విద్యాసంస్థలకు భూముల కేటాయింపునకు ప్రాధాన్యం:**

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు భూముల కేటాయింపులో ఉన్న సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని కోరారు. డిజిటల్, కృత్రిమ మేధ యుగంలో విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైల్వే బ్రిడ్జిలు, రోడ్ల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన వారికి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వెంకటాపూర్ గ్రామంలో అటవీ, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా సర్వే నిర్వహించి భూ సమస్యను పరిష్కరించాలని కోరారు. మహబూబ్‌నగర్‌లో శిథిలావస్థకు చేరిన రాజీవ్ స్వగృహ భవనాల స్థానంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మించాలని ప్రతిపాదించారు. జిల్లా కలెక్టర్లు ప్రతి నెలా నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, అధికారులతో సమావేశాలు నిర్వహిస్తే సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందని తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలో ఇసుక కొరతను నివారించేందుకు రీచ్‌ల నుంచి ఇసుకను రవాణా చేసి డంప్ చేయాలని సూచించారు.

**దేవరకద్ర, జడ్చర్ల సమస్యలపైనా సమీక్ష:**

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రస్తావించిన కొత్తకోట మండలం రాఘవేంద్ర కాలనీలోని టెనెంట్ ల్యాండ్ సమస్య పరిష్కారానికి మార్గాలు అన్వేషించాలని మంత్రి ఆదేశించారు. ఈదులబావితండాలో దేవాదాయ శాఖ భూములుగా చూపిస్తున్న భూములకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని సూచించారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నియోజకవర్గంలోని రెవెన్యూ భూముల సమస్యలు, దేవాదాయ భూములు, నిషేధిత జాబితాలో చేర్చిన భూముల అంశాలను సమావేశంలో ప్రస్తావించారు.

**ఐదు ప్రభుత్వ కార్యాలయాలకు శంకుస్థాపన:**

సమీక్ష సమావేశానికి ముందు వనపర్తి ఐడీఓసీ నుంచి ఐదు ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేశారు.। కార్యాలయం । నిర్మాణ వ్యయం ॥ । శ్రీరంగాపురం తహసీల్దార్ కార్యాలయం । రూ.2.25 కోట్లు ॥ ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయం । రూ.2.25 కోట్లు ॥ వీపనగండ్ల తహసీల్దార్ కార్యాలయం । రూ.2.25 కోట్లు ॥ చిన్నంబావి తహసీల్దార్ కార్యాలయం । రూ.2.25 కోట్లు ॥ వనపర్తి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం । రూ.2.10 కోట్లు ।ఈ సమావేశంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, కార్పొరేషన్ చైర్మన్ సరిత తిరుపతయ్య, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, గృహ నిర్మాణ, అటవీ, దేవాదాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# కలెక్టర్ వద్దకు కాలేజీ పంచాయితీ

## చైతన్య కో-ఆపరేటివ్ జూనియర్ కాలేజీ అక్రమ మ్యూటే షన్ పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన డైరెక్టర్లు, గ్రామస్థులు.

**మహమ్మాదాబాద్ సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి )**

నంచర్ల గ్రామంలోని చైతన్య కో–ఆపరేటివ్ జూనియర్ కాలేజీ కి సంబంధించిన భూమిని అక్రమంగా మ్యూటేషన్ చేసిన వ్యవహారం పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు గ్రామ ప్రజలు డైరెక్టర్లు వినతి పత్రం సమర్పించారు నంచర్ల గ్రామం లోని సర్వే నెంబరు 116/అూ లోని భూమికి సంబంధించిన 1989 వ సంవత్సరం లో చైతన్య కో–ఆపరేటివ్ జూనియర్ కాలేజీ గా ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. కొన్ని కారణాల వల్ల కాలేజీ మూత పడటం తో అదే గ్రామానికి చెందిన కె ఎం నారాయణ కు డైరెక్టర్ల ఆమోదం తో 5 సంవత్సరాలు లీజు కివ్వగా దానిని 10 సంవత్సరాల కు స్వీయ అఫిడవిట్ సెక్రటరి సాయం తో చైతన్య విద్యానికేతన్ స్కూల్ పేరుతో మ్యూటేషన్ చేయడానికి ప్రయత్నాలు జరిగాయని గ్రామస్తులు ఆరోపించారు కాలేజీకి సంబంధించిన అసలు పత్రాలను పరిశీలించకుండా భూమి పేరు మార్పు ప్రక్రియ చేపట్టడం చట్ట విరుద్ధమని 26 –9 –2026న గ్రామ సర్పంచ్,అందుబాటులో ఉన్న డైరెక్టర్ల సమక్షంలో జరిగిన సమావేశంలో కూడా చర్చించామని ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి అక్రమంగా జరిగిన మ్యూటేషన్ కికారణమైన బాధ్యుల పై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు

